# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 29, ఏప్రిల్ -2025 4 పేజీలు


## ముఖ్యమంత్రిపర్యటనపర్వాట్ల ను పరిశీలించిన మంత్రి ఆనం

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**మే 1వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆత్మకూరు పర్యటన సందర్భంగా సీఎం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్ అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం ఏర్పాట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించారు. ఆత్మకూరు బీసీ బాలికల గురుకుల పాఠశాల వద్ద హెలీప్యాడ్, నారంపేట ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఆవిష్కరణ కార్యక్రమం, నెల్లూరు పాలెం వద్ద గిరిజన కాలనీలో పింఛన్ల పంపిణీఏర్పాట్లను పరిశీలించారు.పార్టీ కార్యకర్తల సమావేశం కోసం బీసీ బాలికల గురుకుల పాఠశాల మైదానాన్ని మంత్రి, సీఎం ఓటీం,అధికారులు పరిశీలించి ఎంపిక చేశారు.సీఎం ప్రజా వేదిక సభ కోసం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మైదానం, వాటర్ ట్యాంక్ సమీపంలోని మున్సిపల్ పార్కు స్థలం, రవితేజ కళ్యాణ మండపం సమీపంలోని స్థలాన్ని పరిశీలించిరవితేజ కళ్యాణమండపం సమీపంలోని ప్రైవేటు స్థలాన్ని మంత్రి,అధికారులు ఎంపిక చేశారు.

## మండుటెండలో ఉపాధిహామీ పనులు.!

**భానుడి భగభగకు విలవిల లాడుతున్న కూలీలు**
**కనీస సౌకర్యాలు కల్పించని స్థానిక అధికారులు**
**అందుబాటులో లేని ఫీల్డ్ అసిస్టెంట్**
**పై అధికారుల పర్యవేక్షణ కరువు**
**ఫీల్డ్ అసిస్టెంట్‌ను వివరణ కోరగా**
**ఏమి చేసుకుంటావో చేసుకో అంటున్న వైనం**

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం :** వలేటి వారిపాలెం మండలంలోని కొండసముద్రం గ్రామంలో ఉపాధిహామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు కనీస వసతులు కరువయ్యాయి. దీంతో భానుడి భగ భగకు వారు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. వేసవి ప్రారం భం కాగానే ఎండలు మండుతుండడంతో ఉపాధిహామీ పనులకు వెళ్లే కూలీలు భానుడి వేడికి తల్లడిల్లుతున్నారు. ఉష్ణోగ్రతలు పెరిగి పోతున్నప్పటికీ ఉపాధి కూలీలకు వసతులు కల్పించడంలో స్థానిక అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఈ ఏడాది మార్చి మొదటి వారం నుంచే ఎండల తీవ్రత పెరగడంతో వేడికి, ఉక్కకు తట్టు కోలేక కూలీలు అల్లాడిపోతున్నారు. ప్రతి రోజు 40డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదు అవుతున్న కనికరం లేకుండా వ్యవహరించడం స్థానిక అధికారుల తీరును ఎండగడుతుంది. పని ప్రదేశంలో నీరు, నీడ,ప్రథమ చికిత్స పెట్టెలు అందుబాటులో లేకపోవడంతో కూలీలు పడరాని పాట్లు పడుతున్నా, స్థానిక అధికారులు, సిబ్బందిలో చల నం లేకపోవడం తమ విధుల్లో నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుంది. పని ప్రదేశంలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారుల ఆదే శాలు ఉన్నప్పటికీ, కొండసముద్రంలో మాత్రం అవి కనుచూపు మేరలో ఎక్కడా కనిపించడం లేదు. ఉపాధి పనికి వచ్చే కూలీలలో మహిళలు, వృద్ధులు కూడా ఉండటంతో ఎండ వేడిమికి వారి పరిస్థితి మరీ దారుణంగా ఉంది.

**అందుబాటులో లేని ఫీల్డ్ అసిస్టెంట్...**

పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బందులు కలగకుండా నీరు, నీడ, ప్రథమ చికిత్స పెట్టెలను అందుబాటులో ఉంచి కూలీలకు వసతులు కల్పించాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్ అసలు పని దగ్గరకు రాడని, తిరుపాలు, వెంకటేశ్వర్లు వచ్చి మస్టర్లు వేసి పోతారని కూలీలు చెబుతున్నారు.

**కూలీలకు వసతులు కల్పించను.. ఏం చేసుకుంటావో చేసుకో: ఫీల్డ్ అసిస్టెంట్ వితండవాదం**

కొండసముద్రంలో ఉపాధిహామీ పనుల వద్ద కనీస వసతులులేవని, కూలీలు ఆనోటా, ఈనోటా అంటుండటంతో పని పరిశీలన సమయంలో " విశాలాంధ్ర ప్రతినిధి" దృష్టికి వచ్చింది. ఉపాధి కూలీలకు అందుతున్న వసతుల గురించి కూలీలను అడుగుతున్న సమయంలో మేట్‌ల ద్వారా విషయం తెలుసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ పని ప్రదేశానికి వచ్చారు. కూలీలకు మేము వసతులు కల్పించం, నీవు నీ పేపర్‌లో ఏమి రాసుకుంటావో రాసుకో, ఏమి చేసుకుంటావో చేసుకో, ఇది మా ప్రభుత్వం, మాకు ఏమి కాదని నిర్లక్ష్యంగా వ్యవహరించాడు.ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి సంబంధిత ఫీల్డ్ ఆఫీసర్‌పై చర్యలు తీసుకొని ఉపాధి కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

## పదవి నాకు అలంకారం కాదు.. బాధ్యత :రావుల వెంకయ్య

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:**నెల్లూరు జిల్లావాసిగవామపక్ష విద్యార్థి ఉద్యమంతో కందుకూరు నుండి రాజకీయ జీవితం ప్రారంభించి అంచలంచెలుగా ఎదుగుతూ ఈరోజు జాతీయస్థాయిలో అఖిల భారత కిసాన్ సంఘానికి ప్రధానకార్యాదర్శిగా రావుల వెంకయ్యకు జాతీయస్థాయి పదవి చేపట్టారు. తర్వాత తొలి సరిగా జిల్లాకు విచ్చేసిన రావుల వెంకయ్యకు సోమవారం నెల్లూరు సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో అభినందన సత్కార సభ జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సభకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షాన్వాస్ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఆల్ ఇండియా కిసాన్ సభ కౌన్సిల్ సభ్యులు వీరారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు వి రామరాజు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంగపట్నం రమణయ్య రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి చిరసాని కోటిరెడ్డి, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా విశాలాంధ్ర జిల్లా కరస్పాండెంట్ దయాశంకర్,ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు అజీజ్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకయ్యకు ఈ పదవి ఆయనకు అలంకారం కాదని బాధ్యత అని భావించే వ్యక్తి వెంకయ్య అని అన్నారు. తనకు జరిగిన ఈ సత్కారానికి సమాధానం ఇస్తూ రావుల వెంకయ్య మాట్లాడుతూ రాజకీయంగా పునాది నెల్లూరు జిల్లా నుంచి విద్యార్థి దశగా నెల్లూరు జిల్లాలో నెల్లూరు విఆర్ కళాశాలలో చదువుతున్న రోజులలో కమ్యూనిస్టు పార్టీ విడిపోయినప్పుడు ఏఐఎస్ఎఫ్‌కు

2

## కావలి రైల్వే స్టేషన్లో ముమ్మర తనిఖీలు

**విశాలాంధ్ర-కావలి :** కావలిలోని రైల్వే స్టేషన్ లో నెల్లూరు రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసులు ఎస్సైలు పోలీస్ సిబ్బందితో కలిసి అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను వారి యొక్క బ్యాగులను ఆదివారం రాత్రి తనిఖీలు చేశారు. అనుమాస్పదంగా తిరుగుతున్న వారి ఫింగర్ ప్రింట్స్ ను సేకరించారు. ఎటువంటి నేరాలు జరగకుండా,అనుమానిత వ్యక్తులను విచారిస్తూ ప్రజల్లో అవగాహన కలిగించే విధంగా కావలి రైల్వే పోలీస్ సిబ్బంది చేస్తున్నట్లు కావలి జీఆర్పీ ఎస్ఐ రమాదేవి చెప్పారు.జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం ప్రాంతంలో తీవ్రవాదులు దాడుల నేపథ్యంలో రైల్వే స్టేషన్‌లో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ప్రశ్నిస్తూ వారి వివరాలపై ఆరా తీశారు. ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను పోలీసులు కోరారు. రైల్వే స్టేషన్‌లో అన్ని ఫ్లాట్ పారాలపై ఆకస్మిక తనిఖీలు చేశారు. సాంకేతిక పరికరాల ద్వారా అను మానితుల వేలిముద్రలు పరిశీలించారు. కావలి రైల్వేస్టేషన్‌లో రైల్వే పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్ ప్రాంగణంతో పాటు అన్ని ప్లాట్‌ఫామ్స్, ప్రవేశ మార్గాలను తనిఖీలు చేశారు. ప్రయాణికుల బ్యాగులు, సూటుకేసులతో పాటు వారి వద్ద ఉన్న లగేజీని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కపిపించిన వెంటనే తమకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఉండేందుకు, ప్రయాణికుల భద్రత దృష్ట్యా తనిఖీలు చేపడుతున్నట్టు పోలీసులు తెలిపారు.

## 33/11 కె.వి. నూతన సబ్ స్టేషన్ శంకుస్థాపన

### త్వరితగతిన సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి :మంత్రి రవికుమార్

### సబ్ స్టేషన్ నిర్మాణం రైతులకు ఎంతో ఉపయోగం :ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**విశాలాంధ్ర – ఉలవపాడు :**ఉలవపాడు మండలంలోని మన్నేటికోట పంచాయతీలో సోమవారం 33/11 కె.వి. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ త్వరితంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తొలగించేందుకు శ్రమిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవను ఆయన ప్రశంసించారు.ఎంపీ మాట్లాడుతూ సబ్ స్టేషన్ పూర్తయితే చుట్టుపక్కల గ్రామాలకు నిరవధిక విద్యుత్ సరఫరా లభిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగమన్నారు. ఇది కేవలం రైతులకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన మౌలిక సదుపాయంగా మారుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో 4సబ్ స్టేషన్‌కు అనుమతులు లభించాయన్నారు. వాటిలో మొదటి విడతగా ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలో ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామన్నారు. మిగిలిన 3 సబ్ స్టేషన్‌లో కూడా త్వరలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. మన్నేటికోట ప్రాంతంలో ఎక్కువ రైతులు మామిడి, సపోటా తోటల పైనే ఆధారపడి జీవిస్తున్నారని వారికి గతంలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యతో బాధపడుతున్నారన్నారు. ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలియజేశారు.. ఈ సబ్ స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి నారా లోకేష్ ఇంటూరి నాగేశ్వరరావు గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు శాసన సభ్యులు నాగేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరిన్టెంట్ ఒంగోలు కట్టా వెంకటేశ్వర్లు, కందుకూరు నియోజకవర్గం డివిజన్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఉలవపాడు మండల టిడిపి అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## పదవి నాకు అలంకారం కాదు.. బాధ్యత :రావుల వెంకయ్య

(మొదటి పేజీ తరువాయి)

నెల్లూరు జిల్లా మొట్టమొదటి కార్య దర్శిగా పనిచేస్తారని ఆ తరువాత ఏర్పడిన పరిణామాలతో ప్రకాశం జిల్లా ఏర్పడటం కందుకూరు ప్రకాశం జిల్లాలో కలవడంతో తాను ప్రకాశం జిల్లాలో పార్టీ రైతు సంఘం తదితర సంఘాలలో పని చేస్తున్న ఆ తరువాత రాష్ట్ర రైతు సంఘంలో సుదీర్ఘకాలం పనిచేస్తానని మొదటి నుంచి తాను ఒక రైతుబిడ్డగా రైతాంగ శ్రేయస్సు కోసం పనిచేస్తున్నాను ఈరోజు కానీ భవిష్యత్తులో కానీ రైతుల యొక్క శ్రేయస్సు కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేయటానికి తను సంసిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా వెంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ముక్తియార్, జిల్లా మహిళా సంఘం కో కన్వీనర్ శిరీష నెల్లూరు నగర పార్టీ నాయకులు సుబ్బరాయుడు, వాహనాల మధు, కందుకూరు ఏఐటీయూసీ కార్యదర్శి ఆనంద్, తోపాటు పలువురు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కందుకూరులో మొదలైన ఆక్రమణల తొలగింపు

**విశాలాంధ్ర-కందుకూరు :** కందుకూరు పట్టణంలో కూటమి ప్రభుత్వం గెలిచిన సంవత్సరం తిరక్కుండా నే అభివృద్ధికి అధికారులు శ్రీకారం చుట్టారు. ముందుగా ప్రధానమైన కూడళ్ళను ఎంచుకుని పనులు మొదలు పెట్టారు. తాత్కాలికంగా కొంతమందికి ఇబ్బంది కలిగిన .. దీర్ఘకాలంగా వేలాది మందికి ప్రయోజనం కలిగే విధంగా పనులు చేస్తున్నారు. అభివృద్ధికి అడ్డుగా ఉండే కొన్నింటిని అధికారులు ముందస్తు సమాచారం ఇచ్చి తొలగిస్తున్నారు. పామూరు రోడ్డు జంక్షన్ వద్ద ఏళ్ల తరబడి ప్రభుత్వ స్థలాలలో ఉన్న షాపులను సోమవారం ఉదయం అధికారులు తొలగించారు. దీంతో పట్టణ ప్రజలు, పలు గ్రామాల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.అభివృద్ధి అనేది మాటల్లో కాదు చేతల్లో చూపెట్టాలి అనే తలంపుతో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పని చేస్తున్నారని పలువురు చెప్పు కొంటున్నారు. పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరగాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. పట్టణ సుందరీకరణకు ప్రజలు అందరూ పూర్తిగా మద్దతు తెలిపి అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

## అడవిని తలపిస్తున్న చెరువు కట్ట

**విశాలాంధ్ర-వరికుంటపాడు :** మండలంలోని గువ్వాడి చెరువు కట్టపై ఇరువైపులా చిల్ల చెట్లు విపరీతంగా పెరిగాయి. చిల్ల చెట్ల వలన రైతులు, పశుపోషకులు చెరువు కట్టపై రాకపోకలు సాగించలేకపోతున్నారు. ఉపాధి హామీ పథకంలో చెట్లను తొలగించి రైతుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికుల కోరుతున్నారు. ఈ సందర్భంగా ఏపీవో అజాం ఖాన్ మాట్లాడుతూ వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

## దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా..!

### నాయి బ్రాహ్మణ కాలనీలో ప్రభుత్వ స్థలాలు కబ్జా.
### నకిలీలు పట్టాలతో పక్క జిల్లా వాళ్లకి అందజేత
### ఫోర్జరీ సంతకాలతో ప్లాట్లు కేటాయింపు
### ప్రభుత్వ ఆస్తులు కాపాడాలంటున్న ప్రజలు.
### నిరుపేదలకి పట్టాలు పంచాలంటున్న దళిత సంఘాలు

**విశాలాంధ్ర-కలువాయి :** మండల కేంద్రమైన కలువాయి లో సర్వే నంబర్లు 923,924,927,928,929,930నాయి బ్రాహ్మణ కాలనీ సంబంధించి అప్పటి ప్రభుత్వం 1999 లో 298 ప్లాట్లు నిరుపేదలకు లేఅవుట్ వేశారు దీనిలో వృద్ధుల ఆశ్రమానికి ఎనిమిది ప్లాట్లు, ప్రభుత్వ బడులకు సంబంధించి ఆరు ప్లాట్లు కేటాయించారు, తదుపరి ప్లాట్లు సంబంధించి పేదలకు 150 పట్టాలు మంజూరు చేశారు, అయితే ఈ లే అవుట్ లో కోరవ ఉన్న ఫ్లాట్ అన్నియు ఖాళీగా ఉన్నాయి, 2001 నుంచి 2015 వరకు గతంలో పనిచేసిన తాసిల్దార్లు చాలామంది రిటైర్డ్ అయిపోయి, ఆరోగ్య పరిస్థితులు బాగాలేక చనిపోయిన వార్ల ఉన్న రు వారి సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ పట్టాలు సృష్టించి పట్టాలు పొందినట్లు స్థలాలను ఆక్రమించుకొని, వాటిని ఒక ఫ్లాట్ 2 లక్షల నుండి 10 లక్షల వరకు అమ్ముకుంటూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు, కాక పోతే స్థానిక తహ సిల్దార్ కార్యాలయానికి , కొద్ది దూరంలో మరియు పొదలకూరు సోమశిల మెయిన్ రోడ్డు పక్కన ఉండటంతో భూ అక్ర మార్కులు కన్ను వీటిపై పడింది , ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఈ ఆక్రమణలను తొలగించి అర్హత కలిగిన నిరుపేదలైన ప్రజలకు పట్టాలు పంపిణీ చేయాలని గ్రామ ప్రజలు, దళిత సంఘాల నాయకులు కోరుకుంటున్నారు.

## పోలీసుల అదుపులో రెండు టిప్పర్లు, జేసీబీ

**విశాలాంధ్ర-కావలి :** కావలి రూరల్ మండలం రుద్రకోట వద్ద జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి గ్రావెల్ తో వెళ్తున్న రెండు టిప్పర్లు, ఒక జేసీబీ ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఏ అవరాలకు గ్రావెల్ తరలిస్తున్నది, ఎక్కడ నుంచి తరలిస్తున్నది వివరాలు టిప్పర్ డ్రైవర్లు సక్రమంగా చెప్పకపోవడంతో పోలీసులు వాటిని కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయంపై కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ జి.రాజేశ్వరరావును సంప్రదించగా విచారిస్తున్నామని చెప్పారు.

## అర్జీలకు నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి :జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు మానవత్వంతో కూడిన పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ ఆదేశించారు .సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువు లోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దృష్ట్యా, మానవత్వం తో కూడిన పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 455 అర్జీలు:**
కాగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 455 అర్జీలు అందాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 194, పోలీస్ శాఖ కు 63, మున్సిపల్‌శాఖకు సంబంధించి 30, సర్వేకు 43, పంచాయతీరాజ్ శాఖకు 31 అర్జీలు అందాయి.

పదవ తరగతి పరీక్షల్లో కె జి బి వి విద్యార్థినులు భళా:ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన జిల్లాలోని కె జి బి వి ల విద్యార్థినులకు జాయింట్ కలెక్టర్ మెమెంటోలను అందజేశారు. 573 మార్కులు సాధించిన వలేటివారిపాలెం కేజీబివి విద్యార్థిని జి. వైష్ణవి, 569 మార్కులు

సాధించిన లింగసముద్రం కేజీబివి విద్యార్థిని యం. అమృత ప్రియ, 567 మార్కులు సాధించిన కలిగిరి కేజీబివి విద్యార్థిని పి. మహిమ లకు మెమెంటోలు అందజేశారు.

**సంతోషంతో భోంచేస్తున్న అర్జీదారులు:**సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి కలెక్టరేట్ కు వచ్చే అర్జీదారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేసింది. మండేఎండలకు చల్లని మంచినీరు కోసం చూసే అర్జీదారులకు చక్కటి రుచికరమైన భోజనం పెడుతుండటంతో తమ కళ్ళతోనే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఉదయభాస్కర్ , జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్ రావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత, ఏపియంఐపి పిడి శ్రీనివాసులు, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, విద్యుత్ ఎస్ఈ విజయన్, డిఇఓ బాలాజీ రావు, సమగ్ర శిక్ష ఎపిఒ వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

**విశాలాంధ్ర-కావలి :** కావలి ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అసోసియేషన్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా అసోసియేషన్ సభ్యులకు ఐడెంటిటీ కార్డులను పంపిణీ చేశారు. వాహన ప్రమాద సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా హెల్మెట్లను అందజేశారు. అసోసియేషన్ సభ్యుల కుటుంబాల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి మోమెంటోలు, గిఫ్టులు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలం చూపాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్ఞాపకాలను తమ కెమెరా లతో బంధించి పది కాలాల పాటు నిలిపేవారు ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు అని కొనియాడారు. వస్తున్న ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా ఎప్పటికప్పుడు తమ నైపుణ్యాన్ని పెంచుకొని ఆకర్షణీయంగా ఫోటోలు, వీడియోలు తీసే విధంగా మార్పులు చెందాలని వారికి సూచించారు. అసోసియేషన్

కు అవసరమైన భవన నిర్మాణానికి కావలసిన స్థలాన్ని ఒక నెలలో చూపుతానని తెలిపారు. పార్టీలకుతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పి పి శ్రీధర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సునందరావు, డాక్టర్ రామస్వామి, టిడిపి నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పొట్లూరి శ్రీనివాసులు, పోతుగంటి అలేఖ్య, తిరివీధి ప్రసాద్, జనసేన కావలి నియోజకవర్గం ఇంచార్జ్ అలహరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు..


VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

| వ. నం. | రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం. | డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి | ఆస్తి యొక్క వివరాలు | స్వాధీనత రకం & తేదీ |
|---|---|---|---|---|
| 1 | కార్తాన మహేష్ కార్తాన మమత LP0000000040839 | 12-డిసెంబరు-2024 09- డిసెంబరు-24 నాటికి రూ.1279663 | సర్వే నం.775/1, బ్లాక్ నం.1, దగ్గరి డోర్ నం.1/20, శివాలయం, ఆర్ అండ్ బి బంగ్లా ఏరియా, కలిగిరి గ్రామం, పంచాయతీ, మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, కలిగిరి, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524224. 18 అంకణములు లేదా 144 చదరపు గజాలు లేదా 120.42 చదరపు మీటర్ల విస్తీర్ణం. హద్దులు: ఉత్తరం: కార్తాన సుబ్బయ్య స్థలం, దక్షిణం: కార్తాన వెంకటేశ్వర్లు ఇల్లు (డోర్ నం.5/50), తూర్పు: నీటిపారుదల కాలువ, పడమర: మెయిన్ రోడ్డు యొక్క దారి. | లాంఛన స్వాధీనత స్వాధీనత తేదీ: 23-ఏప్రిల్-2025 |

తేదీ: 29.04.2025
ప్రదేశము: నెల్లూరు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

## సత్యసాయి కెనాల్‌కు అటవీ అనుమతులివ్వాలి-మిడతల రమేష్

**విశాలాంధ్ర-రాపూరు:**సత్యసాయి కెనాల్ కు అటవీ అనుమతులు తెప్పించాలని తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ హుస్సేన్ సాహెబ్ ను బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడ తల రమేష్ విజ్ఞప్తి చేశారు.సోమశిల కండలేరు డ్యాములు కంటే రాపూరు మండల గ్రామాలు ఎత్తులో ఉన్నాయి. రాపూరుతో పాటు తొమ్మిది గ్రామాలకు నీటి సౌకర్యం లేదు.సోమశిల నుండి రాపూరు పెద్ద చెరువుకు నీరొంధించడం కోసం పుట్టపర్తి సాయిబాబా ట్రస్ట్ నుండి రూ.350 కోట్లు నిధులు ఇచ్చారు. గ్రావి టీ ద్వారా నీరు ప్రవహించేలా 70 శాతం కెనాలను తవ్వారు. తెగచర్ల వద్ద వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఉన్నందున అనుమతులు లేక కెనాల్ నిర్మాణం ఆగిపోయింది. కెనాల్ తవ్వితే వన్యప్రాణులు స్వేచ్ఛగా తిరగలేవని అటవీశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేస్తుంది. కెనాల్ నిర్మించి వంతెనలు నిర్మిస్తే జంతువులతో పాటు ప్రజలు కూడాఅభివృద్ధిపథం లోకి వస్తారని స్పెషల్ కలెక్టర్ హు స్సేన్ సాహెబ్ కు రమేష్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి కావటీ శిరీష. కళ్ళు భాస్కర్. నారాయణరావులు పాల్గొన్నారు.

## ఎటిఎం,ఏ గ్రేడ్ మెడల్‌తో పండించిన కూరగాయల స్టాల్-ఎంపిడిఓ భవాని

**విశాలాంధ్ర-రాపూరు:** రాపూరు ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో పకృతి వ్యవసాయంతో ఎటిఎం,ఏ గ్రెడ్ మెడల్ లో పండించిన కూరగాయలు,ఆకు కూరలు, గెడ్డ జాతి,తీగ జాతి కూరగాయలను ఎంపిడిఓ భవాని, ఎంఆర్ఓ లక్ష్మి నరసిం హం, డిపిఎం మాల కొండయ్య అదేశా లతో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా మండల కార్యాలయానికి వచ్చేప్రజలకు తెలియజేస్తున్నారు. పొదలకూరు డివిజన్ పకృతి వ్యవసాయ ఎంటి,ఎల్ 1 ఎల్2,ఎల్ 3, డిఎంఎంపి సిబ్బంది మండలంలోని గోనుపల్లి,ఏపూరు, సిద్దవరం, పంగిలి,గండూరుపల్లి, గిలక పాడు గ్రామలలో రైతులు పకృతి వ్యవసాయంతో పండించిన ఆకు కూర లు,కాయగూరుల స్టాల్ ఏర్పాటు చెసి మండల అభివృద్ధి ఆధికారిణి భవాని పరిశీలించారు. గ్రీవెన్స్ డేకు వచ్చు ప్రజలు కూరగాయలను, ఆకుకూరలను కోనుగోలు చేసారు.ఈ సందర్భంగా ఎండిఓ భవాని మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమానికి మండలంలోని రైతులు ప్రజలు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు నల్లవడ్ల వేంకటరమణారెడ్డి, పచ్చిగళ్ళర త్నం, టిడిపినాయకులు, అహమ్మద్ బాషా,చింత గుంటరాజా, సిరిపురం రాజా, వ్వవ మసాయ సిబ్బంది, పకృతి వ్యవసాయ ఎంటిఎల్ 1, ఎల్2, ఎల్ 3, డిఎంపిపి సిబ్బందిపాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు కన్నుమూత

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు బ్రహ్మంగారి గుడి స్థలం కమిటీ అధ్యక్షులు. కందుకూరు విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రం మొదటి అభివృద్ధి ప్రదాత. మధిర. వీరబ్రహ్మం సోమవారం స్వర్గస్తులయ్యారు. సోమవారం అంతిమ సంస్కార కార్యక్రమాలు జరిగినాయి. స్కందపురి ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు. పిడికిటి.వెంకటేశ్వర్లు చిలకపాటి మధుగా, బెజవాడ ప్రసాద్, విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సోదరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు యూనిఫారం అందజేత

**విశాలాంధ్ర-ఉదయగిరి :** గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 26 మంది ఆశా కార్యకర్తలకు రెండు జతల యూనిఫారం సోమవారం పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఎం శివ కల్పన వినీత కార్యకర్తలకు అందజేశారు. డాక్టర్లు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా యూనిఫారం ధరించాలన్నారు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గర్భవతులను బాలింతలను హాస్పటల్ తీసుకొని వచ్చే సమయంలో యూనిఫామ్ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య సిహెచ్ఓ సిహెచ్ శివకుమారి ఆశ నోడల్ ఆఫీసర్ టి అంకమ్మ పర్యవేక్షకులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** ప్రజలకు భారత రాజ్యాంగం ప్రకారం చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి వాణి తెలిపారు. సోమవారం మండలంలోని పిడతా పోలూరు పంచాయతీ కార్యాలయం వద్ద హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి .శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే.వాణి ఆధ్వర్యంలో మండలంలోని పిడతాపోలూరు గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జడ్జి మాట్లాడుతూ ముందుగా అక్కడ ఉన్న వాళ్ళందరిని అక్కడ విషయాలు అడిగి తెలుసుకున్నారు.న్యాయసహాయం భారత దేశంలో వ్యక్తులు మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరు. అయితే 39 (అ) రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం ఒక చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రజలకు ముఖ్యముగా ఆర్థికంగా సామాజికంగానూ వెనుకబడిన వర్గాలకు నిరక్షరాశులకు అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయసహాయం అందజేయాలి. ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవాధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా అధికార సంస్థల నిరపరిచి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించిందని తెలిపారు. అలాగే మీకు ఏమి అవసరం అయినా మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చుని తెలిపారు. అలాగే ప్రామిసరీ నోటు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోవ్వూరు కుమారి ఎస్. శివనప్రత, డిప్యూటీ ఎంపీడీవో ఈ హేమంత్ కొండారెడ్డి విఆర్ఓ ప్రకాశం సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న లేఔట్‌లపై క్వాలిటి కంట్రోల్ విచారణ

**విశాలాంధ్ర-కలువాయి :** కలువాయి మండలం లోని కుల్లూరు మరియు వెంకటరెడ్డి పల్లి గ్రామాలలోని జగనన్న లే ఔట్ ల పై డ్వామా సీనియర్ క్వాలిటీ అధికారి సతీష్ ఆధ్వర్యంలో మరల కొలతలు వేశారు,కొలతలు, సోషల్ ఆడిట్ అయిపోయిన ప్రభుత్వ ఆదేశాల మేరకు కొలతలు వేస్తున్నామని ఆయన తెలిపారు,జగనన్న లే ఔట్ బిల్లుల జాప్యం కోసమే మరలా కొలతలు తీస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు, వీరివెంట జూనియర్ క్వాలిటి అధికారులు కిషోర్, ఖలీల్, టెక్నికల్ అసిస్టెంట్ సాంబ, బిఎఫ్‌టి ఏడుకొండలు వున్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయం తనిఖీ

**విశాలాంధ్ర-ఉదయగిరి :** స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆత్మకూరు డి ఎల్ పి ఓ నయీమ్ సోమవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు పంచాయతీ పరిధిలో విధులను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు అనంతరం మండల పరిధిలోని అప్పసముద్రం తిరుమలపురం గ్రామపంచాయతీలో ఇంటింటి నుంచి చెత్త స్వీకరించే విధానాన్ని పరిశీలించారు చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్ర షెడ్లను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఇంచార్జ్ ఈవో కార్యదర్శి కరీముల్లా తదితరులు పాల్గొన్నారు

## రాపూరు మండల ప్రముఖులు బావ,బావమరుదులు చెర్మన్లు

**విశాలాంధ్ర-రాపూరు:**బావ నెల్లూరు డిసిసిబి చైర్మన్‌గా మెట్టుకూరు ధనుంజయ రెడ్డి,బావ మరిది ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలకవర్గ చెర్మన్‌గా చెన్నుతి రుపాల్ రెడి.రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పది జిల్లాలకు సహకారం బ్యాంకు, సంఘాల చెర్మన్‌ల నామినేటెడ్ పోస్టులు భర్తిలో నెల్లూరు డిసిసిబి చైర్మన్‌గా రాపూరు మండల అల్లుడు మెట్టుకూరు ధనుంజయ రెడ్డి. రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలకవర్గ చెర్మన్‌గా రాపూరు మండల ప్రముఖులు చెన్ను తిరుపాల్ రెడ్డి నియామకంతో రాపూరులో సంబరాలు చేసుకున్నారు.

## ఘనంగా డొక్కా సీతమ్మ వర్ధంతి

**విశాలాంధ్ర-ముత్తుకూరు** :డొక్కా సీతమ్మ వర్ధంతి వేడుకలను పొదలకూరు మండలంశ్రామిక నగర్ గిరిజన కాలేజ్ జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బిపల్లి సురేష్ నాయుడు నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆమె చేసిన సేవలను సురేష్ ప్రశంసించారు. డొక్కా సీతమ్మ 1841 నుంచి 1909 వరకు జీవితాన్ని కొనసాగించి ఎంతమంది ఆకలి అని వచ్చిన లేదు అనుకుంటా వాళ్ళ ఆకలి తీరుస్తూ ఆంధ్రుల అన్నపూర్ణమ్మగా పేరు తెచ్చుకున్న మహాతల్లి అని తెలిపారు.ఆ తల్లి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్న క్యాంటీన్ల పేరు అన్నపూర్ణమ్మ క్యాంటీన్ పెట్టాలి అనే సంకల్పంతో కొత్తగా ఏర్పాటు చేసిన క్యాంటీన్లకి డొక్కా సీత మ్మ క్యాంటీన్ అనే పేరు పెట్టడం చాలా గొప్ప విషయం అని తెలిపారు.ఆ మహాతల్లి ఆశయ సాధనలో మేమంతా నడుస్తూ ఆకలిగా ఉన్నవారికి ఎల్లప్పుడూ జనసేన అండగా ఉంటూ ఆకలి తీరుస్తుందన్నారు.నేడు నా తల్లి వర్ధంతి సందర్భంగా విరిసిన పిల్లలకు బిస్కెట్స్, మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పొదలకూరు మండల నాయకులు నారదాసు రవి, మధు, సందూరి శ్రీహరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాందీ షాపులో చోరీ

**విశాలాంధ్ర -మనుబోలు:** మండలంలోని మడమనూరు గ్రామంలో బ్రాందీ షాపులో చోరీ జరిగింది. మనుబోలు పోలీసుల కథనం మేరకు ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వాచ్ మెన్‌ను కత్తులతో బెదిరించి షాపు తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. అనంతరం వాచ్‌మెన్ కిడ్నాప్ చేసి అక్కంపేట గ్రామం వద్ద వదిలిపెట్టి వెళ్లి పోయారు. సమాచారం అందుకున్న సిఐ రామ కృష్ణారెడ్డి మనుబోలు ఎస్సై ఎం శివ రాకేష్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేశారు. షాపులో రూ.1500 నగదు అపహరించారని తేలింది. మనుబోలు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నోషనల్ ఖాతాలను రెగ్యులర్ చేసేందుకు చర్యలు

**విశాలాంధ్ర -మనుబోలు:** రోషనల్ ఖాతాలను రెగ్యులర్ ఖాతాలుగా చేసేందుకు చర్యలు చేపడుతు న్నామని మనుబోలు తాహసిల్దార్ సిహెచ్. సుబ్బయ్య పేర్కొన్నారు. సివిల్ సప్లైకు సంబంధించి ప్రతి రేషన్ కార్డ్ దారుడు పీకేవైసీ తప్పని సరిగా చేసుకోవాలని సూచించారు. మండలంలో 2081మంది ఈ కేవైసీ చేసుకోకుండా ఉన్నారు వారు కూడా ఈకేవైసీ చేసుకుంటే సజావు గా రేషన్ పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.సోమవారం ఆయన తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రతి సోమ వారం గ్రీవెన్స్ డే సందర్భంగా సమస్యలపై అర్జీలు స్వీకరించి ఆన్లైన్ చేసి సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా మనుబోలు మండల వ్యాప్తంగా నోషనల్ ఖాతాలను రెగ్యులర్ ఖాతాలు చేయమని కలెక్టర్ జేసీ నుంచి ఆదేశాలు రావడంతో గ్రామాల్లో విఆర్వోలు వెరిఫికేషన్ చేస్తున్నారని సహకరించి వారి డాక్యుమెంట్లను అందజేస్తే రెగ్యులర్ ఖాతాలు చేయడం జరుగుతుందని దీంతో రైతులు సబ్సిడీలు పొందే అవకాశం ప్రతి ఒక్కరికి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ జలజాక్షి సూపర్వైజర్ రమణమ్మ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భర్త మరణిస్తే భార్య పింఛన్ పొందే అవకాశం : ఇన్చార్జి ఎంపిడిఓ భవాని

**విశాలాంధ్ర-కలువాయి:** పెన్షన్ వస్తున్నటువంటి భర్త మరణించిన వారి భార్య కు పెన్షన్ పొందే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు కలువాయి మండల పరిషత్ ఇంచార్జ్ అభివృద్ధి అధికారి యం. భావానీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలువాయి మండలంలో డిసెంబర్ 1 2023 నుంచి అక్టోబర్ 31 2024మధ్య కాలంలో పెన్షన్ పొందుతూ మరణించిన వారి భార్యలకు మాత్రమే పెన్షన్‌కు నమోదు చేసుకునే అవకాశం ఉన్నట్లు ఆమె తెలిపారు. కలువాయి మండలంలో పెన్షన్ పొందుతూ చనిపోయిన 97 మంది స్థానంలో వారి భార్యలకు మాత్రమే వితంతు పెన్షన్ మంజూరు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు అర్హులు అయిన పెన్షన్ దారులు వెంటనే తమ సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్ ను ఆధార్, డెత్ సర్టిఫికెట్, మొదలైన ధ్రువీకరణ పత్రాలతో సంప్రదించ వలసిందిగా ,వీరికి మే నెల 1 వ తేదీ నుంచి పెన్షన్ అందుతుందని తెలిపారు.

### ఎస్సీ కార్పొరేషన్ లోన్లు దరఖాస్తు ఆహ్వానం ఎంపీడీవో భవాని

కలువాయి మండలానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 28 యూనిట్లు మంజూరైనట్లు ఎంపీడీవో యం. భవాని తెలిపారు, ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ వయస్సు 22 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోమని, ఆమె సోమవారం రోజు తెలిపారు.

## రాపూరులో ఎన్ఎంయుఏ రిలే నిరహార దీక్షలు

**విశాలాంధ్ర-రాపూరు:**ఎన్ఎంయు ఏ రాష్ట్ర కమిటి పిలుపు మెరకు రెండు రోజులు రిలే నిరాహారదీక్షలలోభాగంగా సోమవారం ప్రారంభించారు. రాపూరు డిపోలో ఏపిఎస్ ఆర్టీసి డిపోలో ఎన్ఎంయుఏ డిపో కార్యదర్శి ఏవి రమణయ్య అద్వర్యంలో దీక్షలు చేపట్టారు. ఈ దీక్ష శిబిరంలో సిహెచ్. కొండయ్య. కండక్టర్ ఏ.పి. కృష్ణయ్య కండక్టర్ డి. శ్రీహరి. కండక్టర్,బి.పుల్లయ్య. డ్రైవర్ టి.కె.రావు. డ్రైవర్ ఎస్‌కె కె.బాషా. డ్రైవర్ పాల్గొన్నారు. ఉద్యోగ భద్రత సర్క్యులర్ 1/200 9 అమలు చెయ్యాలని. అక్రమ సస్పెండ్, రిమూవ్‌లను రద్దు చెయ్యాలని,ప్రమోషన్ లు వెంటనే ఇవ్వాలని. గ్యారేజి, ఆఫీస్ సిబ్బంది సమస్యలు పరిష్కారం చెయ్యాలని, ఈహెచ్ఎస్ స్థానంలో పాత వైద్య విధానం అమలు చేయాలని, ప్రభుత్వ జిఓ. ప్రకారం మహిళలకు పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చెయ్యాలని డిమాండ్ చేసారు.

## భూసార పరీక్షలు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన :వనమా రవికుమార్

**విశాలాంధ్ర-వరికుంటపాడు:**మండలంలోని తిమ్మారెడ్డిపల్లి రైతు సేవ కేంద్రం నందు భూసార పరీక్షల ఆవశ్యకత మరియు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరంకుగాను వరికుంటపాడు మండలంలోని రైతులకు 560 మట్టి నమూనా పరీక్షలు ఉచితంగా చేసి ఫలితాలను కార్డు రూపంలో అందించబడునని తెలిపారు. రైతులు ఈ ఫలితాల ఆధారంగా ఎరువులు యాజమాన్యం చేసుకున్నట్లయితే అధిక ఎరువుల వినియోగాన్ని నియంత్రించడంతోపాటు భూ కాలుష్యాన్ని తగ్గించి మట్టిలో ఉండే సూక్ష్మ జీవులను రక్షించు కోవచ్చుని తెలిపారు. అదేవిధంగా పంటలలో పురుగులు, తెగుళ్ల బెడద తగ్గించుకునేందుకు పంట మార్పిడితో ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలన్నారు. 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ఒక కేజీ జీలుగ విత్తనాల పూర్తి ధర రూ. 123, కేజీ జనుము విత్తనాలు రూ.109, కేజీ పిల్లి పెసర విత్తనాలు రూ. 180 కాగా 50 శాతం సబ్సిడీ పోను పది కేజీల జీలుగల సంచి రూ.615, పది కేజీల జనుముల సంచి రూ.545, ఎనిమిది కేజీల పిల్లి పెసర విత్తనాలను రూ.720కి పొందుటకు రైతు సేవ కేంద్రాలలో నగదు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు పాల్గొని మట్టి నమూనా సేకరించారు.

## మా భూమిని మాకు అప్పగించండి

### జాయింట్ కలెక్టర్‌కు బాధితుల వినతి

**విశాలాంధ్ర-నెల్లూరు(కలెక్టరేట్):**నెల్లూరు జిల్లా ఎఎస్ పేట మండలం అనుము సముద్రం గ్రామ కాపురస్తులు భీమగుంట సుజాతమ్మ భర్త నాగభూషణం పాణిం చిన్నమ్మ భర్త మాలకొండయ్య వానరాశి సుగుణమ్మ భర్త పెంచలయ్య సోమవరపు సుమతి భర్త శ్రీనివాసుడు అనువారు సోమవారం తమ పొలానికి వన్ బి అడంగల్లలో మార్చారని జాయింట్ కలెక్టర్ కార్తీక్ వినతి పత్రం సమర్పించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ కులస్తులం భూమిలేని నిరుపేదలం. గతంలో మా నలుగురికి ప్రభుత్వం అనుమసముద్రం గ్రామ సర్వేనెం.676లో మనిషికి య1-00ట్లు చొప్పున భూమిని దరఖాస్తు పట్టా మంజూరు చేసి ఉన్నారు. అప్పటినుండి సద్గురు భూమిలో మేము మెట్టపైర్లు పండించుకుంటూ జీవించుచున్నాము ప్రస్తుతం సదరు భూమి మా హక్కు అనుభవంలోనే ఉన్నది. మాలో 1వ వారైనా భీమగుంట సుజాతమ్మ భర్త నాగభూషణం వారికి ఎఫ్ డిస్ నెం. 40/1414 రులో య1-00ట్లు, రెండోవ వారైన పాణిం చిన్నమ్మ భర్త మాల కొండయ్యవారికి నెం. 41/1414రు లో య1-00ట్లు మూడో వారు వారణాసి సుగుణమ్మ భర్త పెంచలయ్య అను వారికి నెం. 26/1414రు లో య1-00ట్లు నాలుగవ వారైన సోమవరపు సుమతి భర్త శ్రీనివాసులు అనువారికి నెం. 27/14145్న లో 01-00ట్లు భూమిని 2005వ సంవత్సరంలో దరఖాస్తు పట్టా మంజూరు చేసి ఉన్నారు. మొన్నటి వరకు సదరు భూమి రికార్డులలో మా పేర్ల మీదే ఉన్నది. కానీ ఈ మధ్య రికార్డు పరిశీలించి చూస్తే ఇంతకు ముందు రికార్డులో నమోదై ఉన్న మా నలుగురి పేర్లను రికార్డుల నుంచి తొలగించి బుచ్చి గ్రామానికి చెందిన తిమ్మన రామచంద్రయ్య తండ్రి వెంకటయ్య పేరుతో అనుమసముద్రం గ్రామ సర్వేనెం, 676లో య4-60 భూమిని రికార్డులో నమోదు చేసి ఉన్నారు భూమి మా అనుభవంలో ఉన్నది కాని రికార్డుల లో మాత్రం స్థానికుడు కాని బుచ్చి గ్రామానికి చెందిన తిమ్మన రామచంద్రయ్య తండ్రి వెంకటయ్య అనే పేరుతో నమోదు చేసి ఉన్నారు. 2005వ సంవత్సరంలో మా నలుగురికి దరఖాస్తు పట్టా మంజూరు చేసి చేసి ఉండి మరల స్థానికుడు కానీ భూమి మీద అనుభవంలో లేని బుచ్చి రామానికి చెందిన తిమ్మన రామచంద్రయ్య తండ్రి వెంకటయ్యకి దరఖాస్తు పట్టా చట్ట వ్యతిరేకంగా ఎలా మంజూరు చేశారో మాకు అర్థం కావట్లేదు. ఒకే భూమి పై ఇంతమందికి దరఖాస్తు పట్టా ఎలా మంజూరు చేస్తారో మాకు అర్థం కావడం లేదు వారు వాపోయారు. తమ వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించి తమ ఓ తమ పేర్లను తిరిగి వన్ బి అడంగల్ లో నమోదు చేయాలని వారు జెసిని కోరినట్లు తెలిపారు.

## ఉగ్రదాడిలో అశువులు బాసిన మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర నేతలు

**విశాలాంధ్ర-కావలి :** కాశ్మీర్,విహారయాత్రకు వెళ్ళి పహల్గాం వద్ద తీవ్రవాదుల కిరాతకానికి ప్రాణాలు కోల్పోయిన,మధుసూదన్ కుటుంబాన్ని సోమవారం, వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు..ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని,ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు..ఈ సందర్భంగా,మృతుని భార్య,పద్మావతి మాట్లాడుతూ...కాశ్మీర్లో జరిగిన సంఘటన..మా కుటుంబానికి నష్టం కలిగించినప్పటికీ,మతం పేరుతో మారణహోమం చేయటం...క్షమించరాని నేరమని అన్నారు.స్థానిక వ్యాపారులు కొందరు తప్పుదోవ పట్టించారని ఆమె చెప్పారు. కేంద్ర ప్రభుత్వ చర్యల కారణంగా..శాంతి ఏర్పడి,పర్యాటకులు వస్తున్నారని ఆమె చెప్పారు...%=ూూ% రాష్ట్ర అధ్యక్షులు హరికుమార్ రెడ్డి,రాష్ట్ర ప్రచార ప్రముఖ్,భయ్యా వాసు,జిల్లా అధ్యక్షులు పల్నాటి రామదండు, జిల్లా ప్రజాసంబంధ ప్రముఖ్,బాలు సుబ్బారావు,స్థానిక నేతలు.. మురళి, నగేష్ బాబు, మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించారు.

## వీధి దీపాలకు ముమ్మరంగా మరమ్మత్తులు

**విశాలాంధ్ర-కందుకూరు :** మండలంలోని కోవూరు పంచాయతీలో వీధి దీపాలకు మరమ్మత్తులు చేయించినట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. సోమవారం మండలంలోని కోవూరు పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో వీధిలైట్లకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ వీధి దీపాలు మరమ్మతులకు గురై వీధి దీపాలు వెలగడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. సర్పంచ్ పర్యవేక్షణలో సిబ్బంది మరమ్మతులు చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

## గ్రంథాలయ పన్నులు వెంటనే జమ చేయాలి

**విశాలాంధ్ర-కావలి :**సామాజికవేత్త మాలకొండ రెడ్డి జిల్లాలోని మునిసిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లు పంచాయితీలు వసూలు చేసిన ఇంటి పన్నులు 8 శాతం గ్రంథాలయ పన్నులు జిల్లా గ్రంథాలయ శాఖకు జమ చేయాలని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఉత్తర్వులు మేరకు డిసిబి లెక్కల ప్రకారం పంచాయతీలు మున్సిపాలిటీలు వసూలు చేసిన ఇంటి పన్నులు ఎనిమిది శాతాన్ని వెంటనే జమచేసి గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.గ్రంథాలయ బకాయిలును స్థానిక సంస్థల నుండి వసూలు చేసి జిల్లా గ్రంథాలయానికి జమ చేసి వాటి అభివృద్ధికి కృషి చేయవలసినదిగా అధికారులను కోరారు.

## దామిశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి

**విశాలాంధ్ర-కావలి :** ఇటీవల స్వర్గస్తులైన కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాస నాయుడు కుటుంబ సభ్యులను స్థానిక శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి తో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కలిసి పరామర్శించారు. తమ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాకు అత్యంత ఆప్తులు, దశాబ్దాల కాలంగా రాజకీయాలలో శీనయ్యతో మాకు మంచి అనుబంధం ఉందన్నారు. శీనయ్య మన మధ్య లేకపోవడం, ఆయన లేకుండా వారి కుటుంబ సభ్యులను పలకరించడం చాలా బాధాకరంగా ఉందన్నారు. మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి, విద్యాదాత, కావలి పట్టణ ప్రజలకు సుపరిచితులైన దామిశెట్టి శ్రీనివాస నాయుడు మృతికి సంతాపం తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, పొట్లూరి శ్రీనివాసులు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవలో ఎస్ఈఐఎల్ ఎనర్జీ

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** సామాజిక సేవలో ఎస్ఈఐఎల్ ఎనర్జీ సేవలు అమోఘమని ప్రాజెక్టు ప్రతినిధులకు తెలిపారు. తం ప్రాజెక్టు పరిధిలోని అగ్నిమాపక దళంగతేడాది 157 అత్యవసర పరిస్థితుల్లో కీలక సేవలు అందించడం జరిగిందన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా చివరి రోజు వీడ్కోలు వేడుకతో జాతీయ అగ్నిమాపక సేవా పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో (ఐపిపి) ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ వీడ్కోలు వేడుకతో జాతీయ అగ్నిమాపక సేవా పక్షోత్సవాలను ముగించింది.ఏప్రిల్ 14 నుండి 28 వరకు ఉద్యోగుల కోసం వివిధ అగ్నిమాపక భద్రతా అవగాహన కార్యక్రమాలు, పోటీలను నిర్వహించింది. వేడుక సందర్భంగా సెయిల్ అగ్నిమాపక దళం వివిధ అగ్నిమాపక మాక్-డ్రిల్‌లతో దాని సంసిద్ధతను ప్రదర్శించింది. తద్వార కంపెనీతో పాటు సమాజానికి అత్యవసర సేవలు అందించడంలో తన నిబద్ధతను చాటింది. ఎస్ ఈ ఐ ఎల్ అగ్నిమాపక సిబ్బందిగత సంవత్సరంలో 157 వైద్య , అగ్నిమాపక అత్యవసర పరిస్థితులలో ముత్తుకూరు, టీపీ గూడూరు మండలాల్లోని వివిధ గ్రామాల్లో తన సేవలు అందించడం జరిగిందన్నారు.కంపెనీ సీఈవో రాఘవ్ త్రివేది ఎస్ ఈ ఐ ఎల్ అగ్నిమాపక దళం యొక్క అచంచలమైన అంకితభావానికి హృదయపూర్వక ప్రశంసలను వ్యక్తం చేశారు. సమాజానికి అత్యవసర సేవలను అందించడంలో

వారి నిబద్ధత నిజంగా ప్రశంసనీయం అని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా కంపెనీ ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ సునీల్ కుమార్ గుప్తా మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో సమాజానికి మద్దతు ఇవ్వడంలో ఎస్ ఈ ఐ ఎల్అగ్నిమాపక దళం ముందు వరుసలో ఉందని, ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాలు పాటిస్తుందని ప్రశంసించారు. గత సంవత్సరంలో 157 వైద్య,అగ్నిమాపక అత్యవసర పరిస్థితులలో (7 అగ్ని ప్రమాద కాల్స్, 13 ప్రసవ సంబంధిత కాల్స్, 17 రోడ్డు ప్రమాద కాల్స్, 120 ఇతర తీవ్రమైన అత్యవసర కాల్స్) సెయిల్ అగ్నిమాపక దళం స్పందించి అమూల్యమైన ప్రాణాలను, విలువైన ఆస్తులను కాపాడడంలో సహాయ పడిందని చెప్పారు. వివిధ పోటీల విజేతలకు ఆయన అవార్డులు, బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ ఓ డిలు, ఉద్యోగులు పాల్గొన్నారు.